కొందరు దేవుడిలా మారాలనుకుంటరు!

- ఆరెస్సెస్ చీఫ్ మోహన్ భాగవత్ వ్యాఖ్యలు
- ప్రధాని మోదీని ఉద్దేశించే చేశారన్న కాంగ్రెస్

రాంచీ: ఆరెస్సెస్ చీఫ్ మోహన్ భాగవత్ చేసిన వ్యాఖ్యలు మరోసారి చర్చనీయాంశంగా మారాయి. జార్ఖండ్‌లోని బిష్ణుపూర్‌లో ఓ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. 'ఆశకు అంతు లేదు. మనిషి ఇంకా ఇంకా కోరుకుంటడు. కొందరు సూపర్‌మ్యాన్ అవ్వాలనుకుంటరు. అక్కడితో ఆగిపోరు. తర్వాత దేవత అవ్వాలని ఆశపడుతరు. అంతటితో ఊరుకోరు. భగవంతుడిగా మారాలని కోరుకుంటరు. కానీ భగవంతుడు తనను తాను సర్వాంతర్యామిగా చెప్తారు. ఆ విశ్వరూపుడిని మించింది ఇంకా ఏదైనా ఉందా అనేది ఎవ్వరికీ తెలియదు. కార్యకర్తలు దీనిని అర్థం చేసుకోవాలి' అని అన్నారు. అయితే, భాగవత్ చేసిన వ్యాఖ్యలు ప్రధాని మోదీని ఉద్దేశించినవేనని కాంగ్రెస్ అంటున్నది. ఇటీవల లోక్‌సభ ఎన్నికల ర్యాలీలో మోదీ మాట్లాడుతూ.. 'మా అమ్మ చనిపోయిన తర్వాత.. నేను దైవాంశ సంభూతుడిని అని నాకు అనిపించింది. నాకు ఈ శక్తులను భగవంతుడే అందించాడు. నేను ఆ దేవుడి దూతనే తప్ప మరొకటి కాదు' అని అన్నారు. దీన్ని ఉద్దేశించే భాగవత్ వ్యాఖ్యానించినట్టుగా కాంగ్రెస్ నేత జైరామ్ రమేశ్ ట్వీట్ చేశారు. 'లోక్ కల్యాణ్‌మార్గ్ లక్ష్యం గా జార్ఖండ్ నుంచి నాగ్‌పూర్ పేల్చిన తాజా అగ్ని క్షిపణి గురించిన వార్త స్వయంప్రకటిత మానవాతీత ప్రధానమంత్రికి తెలిసే ఉంటుంది' అని జైరామ్ ట్వీట్ చేశారు.

నేర విచారణకు గవర్నర్లు అతీతులా?

361 ఆర్టికల్ న్యాయ సమీక్షకు సుప్రీం కోర్టు అంగీకారం • కేంద్రాన్ని ప్రతివాదిగా చేర్చాలని సూచన

న్యూఢిల్లీ, జూలై 19: ఎలాంటి క్రిమినల్ కేసులకు సంబంధించిన నేర విచారణ నుంచి అయినా గవర్నర్లకు రాజ్యాంగపరంగా రక్షణ కల్పించే రాజ్యాంగంలోని 361 అధికరణను పరిశీలించడానికి సుప్రీం కోర్టు శుక్రవారం అంగీకరించింది. పశ్చిమ బెంగాల్ గవర్నర్ సీవీ ఆనంద్ బోస్ తనను లైంగికంగా వేధించారంటూ రాజ్‌భవన్‌లో కాంట్రాక్ట్ ఉద్యోగిని దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం విచారించింది. తాను దీనిపై ఫిర్యాదు చేసినా గవర్నర్‌ను విచారించడం లేదని తెలిపింది. రాజ్యాంగ పదవుల్లో ఉన్నవారు తప్పు చేసినా ఈ అధికరణను అడ్డుపెట్టుకుని విచారణను తప్పించుకుంటున్నారని, కాబట్టి 361 ఆర్టికల్‌పై న్యాయ సమీక్ష చేయాలని, క్రిమినల్ కేసుల నుంచి మినహాయింపు పొందకుండా తగు మార్గదర్శకాలు జారీ చేయాలని ఆ మహిళ విజ్ఞప్తి చేసింది. ఈ కేసును విచారణకు స్వీకరించిన అత్యున్నత న్యాయస్థానం ఈ కేసులో కేంద్రాన్ని కూడా ప్రతివాదిగా చేర్చాలని పిటిషనర్‌ను కోరింది. దీనిపై స్పందన తెలపాలని పశ్చిమ బెంగాల్ ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. ఈ కేసులో న్యాయస్థానానికి తమ సహాయాన్ని అందించాలని అటార్నీ జనరల్ ఆర్ వెంకటరమణిని కోర్టు కోరింది. రాజ్యాంగ విధుల్లో ఉన్నప్పుడు రాష్ట్రపతి గానీ, గవర్నర్ గానీ ఏ న్యాయస్థానానికి జవాబుదారీ కాదని, ఈ విషయంలో వారికి అధికరణ 14 నుంచి మినహాయింపు ఉంటుందని 361 అధికరణ చెబుతున్నది.

నీట్-ఎస్ఎస్ నిర్వహించకపోవడంపై కేంద్రానికి నోటీసులు

న్యూఢిల్లీ: నీట్ సూపర్ స్పెషాలిటీ పరీక్షను 2024లో నిర్వహించరాదని నేషనల్ మెడికల్ కమిషన్ (ఎన్ఎంసీ) తీసుకున్న నిర్ణయంపై స్పందించాలని కేంద్ర ప్రభుత్వాన్ని సుప్రీంకోర్టు ఆదేశించింది. ఎమ్‌డీ, ఎంఎస్, డీఎన్‌బీ వంటి పోస్ట్ గ్రాడ్యుయేట్ డిగ్రీలు గల వైద్యులు లేదా వాటికి సమానమైన విద్యార్హతలు గలవారు ఈ ప్రవేశ పరీక్షను రాస్తారు. ఈ పరీక్షలో ఉత్తీర్ణులైనవారు సూపర్ స్పెషాలిటీ కోర్సుల్లో చేరవచ్చు. 13 మంది దాఖలు చేసిన పిటిషన్‌పై సర్వోన్నత న్యాయస్థానం స్పందిస్తూ, కేంద్ర ప్రభుత్వం, ఎన్ఎంసీ, మెడికల్ కౌన్సెలింగ్ కమిటీలకు నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను ఈ నెల 26కు వాయిదా వేసింది.

నీట్ కేసులో వైద్య విద్యార్థిని అరెస్ట్

న్యూఢిల్లీ: నీట్-యూజీ ప్రశ్నపత్రాల లీక్ కేసులో సీబీఐ రాంచీలో సురభి కుమారి అనే విద్యార్థినిని అరెస్ట్ చేసింది. ఆమె రాంచీలోని రాజేంద్ర ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (రిమ్స్)లో ఎంబీబీఎస్ మొదటి సంవత్సరం చదువుతున్నారు. ఓ ఇంజినీర్ నీట్-యూజీ ప్రశ్నపత్రాలను దొంగిలించగా, అతడి సాల్వర్ మాడ్యూల్ ముఠాలో ఈ విద్యార్థిని ఆ ప్రశ్నాపత్రానికి సమాధానాలు రాసి ఇచ్చినట్టు సీబీఐ గుర్తించింది. రెండు రోజులపాటు ప్రశ్నించిన అనంతరం ఆమెను అరెస్ట్ చేసినట్లు అధికారులు తెలిపారు. హజారీబాగ్‌లో మే 5న ఉదయం సాల్వర్ మాడ్యూల్‌లో ఉన్న ఐదో వ్యక్తి సురభి కుమారి అని చెప్పారు. ఈ కేసుల్లో ఇప్పటి వరకు 16 మంది అరెస్టయ్యారు.

ఆగస్టు 8న నీట్ పీజీ అడ్మిట్ కార్డుల విడుదల

న్యూఢిల్లీ: నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్-పోస్ట్ గ్రాడ్యుయేట్ (నీట్-పీజీ) కోసం అడ్మిట్ కార్డులు ఆగస్టు 8న విడుదలవుతాయి. ఈ పరీక్ష కోసం రిజిస్టర్ చేయించుకున్నవారు అధికారిక వెబ్‌సైట్‌లో తమ లాగిన్ క్రెడెన్షియల్స్‌ను ఎంటర్ చేసి, అడ్మిట్ కార్డులను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

ఈనెల 26న బ్రహ్మాండమైన విడుదల

దేవుడి దయతో బతికి బయటపడ్డా

అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్

మిల్వాకీ, జూలై 19: దేవుడి దయ వల్లే తను ప్రాణాలతో బయటపడి మీ ముందు ఉన్నానని, త్రుటిలో తాను ప్రాణాపాయం నుంచి బయటపడ్డానని అమెరికా మాజీ అధ్యక్షుడు, రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ అన్నారు. మిల్వాకీలో జరిగిన పార్టీ జాతీయ సదస్సులో ఆయన మూడోసారి అధ్యక్ష అభ్యర్థిత్వాన్ని అధికారికంగా అంగీకరించారు. హత్యాయత్నం జరిగిన తర్వాత తొలిసారి చేసిన ప్రసంగంలో ఆయన ఇటీవల తనపై జరిగిన కాల్పుల ఘటనను గుర్తు చేసుకున్నారు. ఆ రోజు తన ప్రసంగ సమయంలో వలసదారులకు సంబంధించిన సమాచారం చూడటం కోసం చార్ట్‌వైపు చూసేందుకు తల తిప్పానని, అదే సమయంలో దూసుకొచ్చిన బుల్లెట్ తన తలకు బదులుగా చెవిని రాసుకుంటూ పోయిందని తెలిపారు. హత్యాయత్నం అనంతరం దేశ ప్రజలు తనపై చూపిస్తున్న ప్రేమ, అభిమానానికి ట్రంప్ కృతజ్ఞతలు తెలిపారు. అమెరికా అధ్యక్ష అభ్యర్థిగా ఉండేందుకు నామినేషన్‌ను భక్తితో గర్వంగా అంగీకరిస్తున్నట్టు చెప్పారు. నాలుగు నెలల్లో అద్భుతమైన విజయాన్ని సాధించబోతున్నామని, దేశ చరిత్రలో నాలుగు గొప్ప సంవత్సరాలను ప్రారంభించబోతున్నామని డొనాల్ట్ ట్రంప్ ధీమా వ్యక్తం చేశారు.

స్థానిక కోటా ఆమోదించకుంటే తిరుగుబాటే

కర్ణాటక రక్షణ వేదిక హెచ్చరిక

బెంగళూరు, జూలై 19: ప్రైవేట్ ఉద్యోగాల నియామకంలో స్థానికులకు రిజర్వేషన్లు కల్పిస్తూ కర్ణాటక ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై అనుకూల, ప్రతికూల నిరసనలు వ్యక్తమవుతున్నాయి. పారిశ్రామికవేత్తలు, కంపెనీ యజమానుల నుంచి నిరసన వ్యక్తం కావడంతో ఇప్పటికే ఈ బిల్లును ఉపసంహరించుకుంటున్నట్టు సిద్ధరామయ్య ప్రభుత్వం ప్రకటించింది. కాగా రిజర్వేషన్ బిల్లును తీవ్రంగా విమర్శించిన ప్రముఖ టెక్ సంస్థ ఇన్ఫోసిస్ మాజీ సీఈవో మోహన్ దాస్‌పై కన్నడ అనుకూల సంస్థ కర్ణాటక రక్షణ వేదిక (కేఆర్‌వీ) అధ్యక్షుడు నారాయణ గౌడ మండిపడ్డారు. ఈ రిజర్వేషన్ బిల్లును 'ఫాసిస్ట్'గా పేర్కొనడాన్ని నారాయణ తప్పుబట్టారు. ఈ బిల్లును కనుక రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ఆమోదించకపోతే సామూహిక తిరుగుబాటు తప్పదని ఆయన హెచ్చరించారు. ఈ నిర్ణయంపై సీఎం సిద్ధరామయ్య వెనుకడుగు వేయరాదన్నారు.

బ్రిటన్‌లోని లీడ్స్‌లో ఆకస్మిక అల్లర్లు

లండన్: బ్రిటన్‌లోని లీడ్స్‌లో గురువారం అకస్మాత్తుగా అల్లర్లు చెలరేగాయి. ఓ కుటుంబంలోని నలుగురిని సోషల్ సర్వీసెస్ సిబ్బంది తీసుకెళ్లడంతో పెద్ద ఎత్తున జనం సిటీ సెంటర్‌కు చేరుకున్నారు. యథేచ్ఛగా హింసాత్మక సంఘటనలకు పాల్పడ్డారు. ఓ డబుల్ డెక్కర్ బస్సును తగులబెట్టి, అనేక వాహనాలను ధ్వంసం చేశారు.

దేశ రక్షణకే ప్రథమ ప్రాధాన్యత

- ఆత్మనిర్భరత కోసం దాన్ని పణంగా పెట్టం
- ఐఏఎఫ్ చీఫ్ ఎయిర్ మార్షల్ ఏపీ సింగ్

న్యూఢిల్లీ, జూలై 19: ఆత్మ నిర్భరత దేశ రక్షణను పణంగా పెట్టదని భారత వైమానిక దళ వైస్ చీఫ్ ఎయిర్ మార్షల్ ఏపీ సింగ్ అన్నారు. శుక్రవారం జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ బహుళ ప్రయోజనాలతో తయారు చేసే యుద్ధ విమానం తేజస్ ఎంకేఐఏ సరఫరాలో జరుగుతున్న జాప్యంపై ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం దేశ రక్షణ పరికరాల తయారీలో ఆత్మనిర్భరతను అమలు చేస్తున్నామని చెప్పారు. దీనిలో భాగంగా చాలామటుకు కాంట్రాక్టులు భారత్‌కు చెందిన కంపెనీలే చేపడుతున్నాయన్నారు. అలా అని ఆత్మనిర్భరత కోసం దేశ రక్షణను పణంగా పెట్టమని, మనకు దేశ రక్షణే ప్రథమం, ముఖ్యం అని పేర్కొన్నారు. దేశ రక్షణ విషయానికొస్తే దీనిని చూసే బాధ్యత కేవలం యూనిఫాం వేసుకున్న వ్యక్తులదే కాదు అందరిదీ అని అన్నారు.

చాందిపుర వైరస్‌తో మరో బాలుడు మృతి

అహ్మదాబాద్, జూలై 19: గుజరాత్‌లో చాందిపుర వైరస్ వ్యాప్తి కలకలం రేపుతున్నది. ఈ వైరస్ బారిన పడి సబర్‌కాంత్ జిల్లాలో ఒక చిన్నారి మృతి చెందగా, తాజాగా వడోదర జిల్లాలో మరో మరణం సంభవించింది. దీంతో ఈ వ్యాధి మృతుల సంఖ్య రెండుకు చేరింది. గత కొన్ని రోజులుగా గుజరాత్‌లో చాందిపుర వైరస్ కేసులు నమోదవుతున్నాయి.

300 కోట్ల విలువైన భూమి అటాచ్

న్యూఢిల్లీ, జూలై 19: కాంగ్రెస్ నేత, హర్యానా మాజీ సీఎం దీపందర్ సింగ్ హూడాకు సంబంధం ఉందని చెప్తున్న భూ కుంభకోణం కేసులో ఎం3ఎం రియల్ ఎస్టేట్ సంస్థకు చెందిన రూ.300 కోట్ల విలువైన భూమిని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) అటాచ్ చేసింది. హర్యానాలోని గురుగ్రామ్ జిల్లా బషారియా గ్రామంలో ఉన్న 88.28 ఎకరాలను అటాచ్ చేశామని, దీని విలువ రూ.300.11 కోట్లు ఉంటుందని ఈడీ శుక్రవారం ప్రకటించింది. హర్యానాలోమోసపూరితంగా భూసేకరణ నోటీసులు ఇవ్వడం ద్వారా వారు తక్కువ ధరలకే కొన్ని రియల్ ఎస్టేట్ కంపెనీలకు భూములు అమ్మేలా చేశారంటూ సీబీఐ కేసు నమోదు చేసింది.

'కన్వర్ యాత్ర' ఆదేశాలు యూపీ అంతటికీ వర్తింపు

లక్నో: కన్వర్ యాత్ర నేపథ్యంలో హోటళ్లు, దాబాలు, తినుబండారాల దుకాణాల యజమానులకు జారీ చేసిన ఆదేశాలను ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు వర్తింపచేసింది. ఈ యాత్ర జరిగే మార్గంలోని దుకాణాల యజమానుల పేర్లు, చిరునామాలు, ఫోన్ నెంబర్లను అందరికీ కనిపించేలా రాయాలని కొద్ది రోజుల క్రితం ముజఫర్ నగర్ పోలీసులు ఆదేశించారు. దీనిపై కాంగ్రెస్, సమాజ్‌వాదీ పార్టీ, ఎన్డీయే కూటమిలోని కొన్ని పార్టీలు తీవ్రంగా విరుచుకుపడ్డాయి. ముస్లిం వర్తకులను లక్ష్యంగా చేసుకుని ఈ ఆదేశాలు ఇచ్చారని విమర్శించాయి.

గుజరాత్‌లో పట్టాలు తప్పిన గూడ్స్

న్యూఢిల్లీ: గుజరాత్‌లోని వల్సాద్‌లో శుక్రవారం ఓ గూడ్స్ రైలు వ్యాగన్ పట్టాలు తప్పింది. దీంతో ఆ మార్గంలో రైళ్ల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. అధికారులు సంఘటన స్థలానికి చేరుకుని, మరమ్మతు, సహాయక చర్యలు చేపట్టారు. వర్షం కురుస్తుండటంతో ఈ చర్యలకు ఆటంకాలు ఎదురవుతున్నాయి. ఈ ప్రమాదానికి కారణాలు తెలియాల్సి ఉందని అధికారులు చెప్పారు. ఈ ప్రమాదంలో ఎవరూ గాయపడలేదని తెలిపారు.

బిల్కిస్ బానో కేసులో దోషుల పిటిషన్ డిస్మిస్

న్యూఢిల్లీ: గుజరాత్‌కు చెందిన బిల్కిస్ బానో కేసులో ఇద్దరు దోషులు దాఖలు చేసిన పిటిషన్లను సుప్రీంకోర్టు శుక్రవారం డిస్మిస్ చేసింది. ఈ ఇద్దరి శిక్షా కాలాన్ని తగ్గిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలను సుప్రీంకోర్టు జనవరి 8న రద్దు చేసింది. ఈ తీర్పుపై దోషులు అప్పీల్ చేశారు. సుప్రీంకోర్టు ధర్మాసనం స్పందిస్తూ, ఇదే కోర్టులోని సమాన స్థాయిగల వేరొక ధర్మాసనం ఇచ్చిన తీర్పుపై అప్పీల్‌ను ఏ విధంగా విచారించగలమని ప్రశ్నించింది. 2002 ఫిబ్రవరిలో గుజరాత్‌లోని గోద్రాలో రైలు బోగీ దహనం జరిగింది. అనంతరం జరిగిన అల్లర్లలో బిల్కిస్ బానోపై అత్యాచారం జరిగింది. ఈ కేసులో 11 మంది దోషులు జైలు శిక్ష అనుభవిస్తున్నారు. వీరికి గుజరాత్ రాష్ట్ర ప్రభుత్వం 2022లో శిక్షను తగ్గించింది. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలను సుప్రీంకోర్టు రద్దు చేసి, తిరిగి 11 మంది దోషులను జైలుకు పంపింది. వీరిలో ఇద్దరు ఈ అప్పీల్‌ను దాఖలు చేశారు.

UNANIMOUS EPIC BLOCKBUSTER

సంధ్య 70 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.15,6.00,9.15
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

తారకరామ ఎ/సి - కాచిగూడ 11.00,2.00,6.00,9.00
భ్రమరాంబ ఎ/సి - కూకట్‌పల్లి 11.00,2.00,6.00,9.00
కోణార్క్ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.30,6.00,9.30 (3డీ)
ప్రశాంత్ ఎ/సి - సికింద్రాబాద్ 11.00,2.15,5.45,9.15
మహాలక్ష్మి 35 ఎ/సి - కొత్తపేట్ 11.05,2.45,6.30,10.10
ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.00,2.15,6.00,9.15
ఏషియన్ ముకుంద - మేడ్చల్ 11.00,2.30,6.00,9.30
సుష్మ 70 ఎ/సి - వనస్థలిపురం 10.45,2.15,5.45,9.15
గోకుల్ 70 ఎ/సి - ఎర్రగడ్డ 11.00,2.15,6.00,9.30
జ్యోతి ఎ/సి - ఆర్.సి.పురం 11.00,2.15,6.00,9.15
అలంకార్ ఎ/సి - లంగర్‌హౌస్ 10.30,2.00,5.30,9.00
శ్రీసాయిరామ్ ఎ/సి - మల్కాజ్‌గిరి 11.00,2.30,6.30,10.00
భుజంగ 70 ఎ/సి - జీడిమెట్ల 11.00,2.15,6.15,9.30
శ్రీకృష్ణ 70 ఎంఎం ఎ/సి - ఉప్పల్ 11.00,2.30,6.00,9.30
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.00,2.15,5.45,9.00
తాళ్ళూరి ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్ 11.00,2.30,6.00,9.30
పర్వతి 70 ఎంఎం ఎ/సి - అల్వాల్ 11.00,2.30,6.00,9.30
ఆరాధన 70 ఎ/సి - తార్నాక 11.00,2.30,6.00,9.30
స్వప్న 70 ఎ/సి - కాటేదాన్ 11.00,2.15,6.00,9.15
గణేష్ 70 ఎ/సి - శంషాబాద్ 11.00,2.15,6.00,9.15
వైజయంతి 70 ఎ/సి - నాచారం 11.00,2.00,6.00,9.00
సూపర్ 70 ఎ/సి - బాలాపూర్ 11.00,2.00,6.00,9.00
SVC శివశక్తి ఎ/సి - కాప్రా 11.00,2.00,6.00,9.00
విజేత 70 ఎంఎం ఎ/సి - బోరబండ 11.00,2.00,6.00,9.00
సాయిరంగ 70 ఎ/సి - మియాపూర్ 11.00,2.00,6.00,9.00
సాయిపూజా ఎ/సి - సూరారం 11.00,2.00,6.00,9.00
VLS శ్రీదేవి ఎ/సి - చిలకలగూడ 11.00,2.00,6.00,9.00
BR హైటెక్ ఎ/సి - మాదాపూర్ 11.00,2.00,6.00,9.00
శ్రీప్రేమ 70 ఎ/సి - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00
సంతోష్ ఎ/సి - జబ్బార్‌పట్టం 11.00,2.00,6.00,9.00
AMB ఎఎంబి ఎ/సి - గచ్చిబౌలి 10.05,1.05,3.45,7.15,10.45PM
ఎఎఎ ఎ/సి - అమీర్‌పేట్ 9.50,1.15,3.30,7.00,10.30
పీవీఆర్ - ఎర్రమంజిల్ (తెలుగు 3డీ) 11.25,3.10,6.55,10.40 (హిందీ 2డీ) 10.00PM
పీవీఆర్ ఎ/సి - మూసారంబాగ్ (తెలుగు 3డీ) 11.15,3.00,6.45 10.30 (హిందీ 2డీ) 10.00PM
పీవీఆర్ ప్రెస్టిజ్ ప్లేమ్ ఎ/సి - గచ్చిబౌలి (తెలుగు 3డీ) 10.10,4.20,10.45
పీవీఆర్ ఐకాన్ ఎ/సి - హైటెక్ సిటీ (తెలుగు 3డీ) 10.20,7.05,10.50 (హిందీ 2డీ) 4.10PM
పీవీఆర్ ATRIUM మాల్ ఎ/సి - గచ్చిబౌలి (తెలుగు 3డీ) 10.20,7.05,10.50
పీవీఆర్ ఎస్2 ఎ/సి - మల్లాపూర్ (తెలుగు 3డీ) 11.00,2.45,6.30,10.15
లక్ష్మీకళ ఎ/సి - మూసాపేట్ (తెలుగు 2డీ) 11.20,3.00,6.40,10.20
ఐనాక్స్ ఎ/సి - బంజారాహిల్స్ (తెలుగు 2డీ) 11.00,6.35 (హిందీ 2డీ) 10.20PM
జి.ఎస్.ఎమ్ ఎ/సి - మదీనాగూడ (తెలుగు 2డీ) 11.15,3.00,6.45,10.30 (హిందీ 2డీ) 10.30,9.50PM
ఎం.పి.మాల్ ఎ/సి - కాచిగూడ (తెలుగు 2డీ) 11.00,6.25 (హిందీ 2డీ) 2.40,10.10PM
సత్వనెక్లిస్ మాల్స్ - కవాడిగూడ (తెలుగు 2డీ) 10.45,6.15 (హిందీ 2డీ) 2.30,10.00PM
అశోక మాల్ - వై.జంక్షన్ (తెలుగు 2డీ) 11.00,2.40,6.25,10.10
AMR ఎఎంఆర్ ఎ/సి - మౌలాలి 10.00,10.45PM
మూవీటైమ్ ప్లాటినమ్ - అమీర్‌పేట్ 11.00,2.30,4.00,6.00,9.30
మూవీటైమ్ ప్లాటినమ్ ఎ/సి - గచ్చిబౌలి 10.00,2.00,4.00,7.00,10.30
మూవీటైమ్ స్క్రీమాల్ - సనత్‌నగర్ 10.00,4.00,9.00
పీవీఆర్ ఏపీ స్క్వేర్ ఎ/సి - ఉప్పల్ 10.30,1.05,4.30,7.10,10.35PM
లక్ష్మీకళ ఎ/సి - మూసాపేట్ 11.00,2.35,6.10,9.50PM
టివోలి ఎ/సి - సికింద్రాబాద్ 9.15,12.35,4.00,7.25,10.50PM
విజయలక్ష్మి ఎ/సి - ఎల్‌బినగర్ 12.15,3.45,7.15,10.45PM
జిపిఆర్ ఎ/సి - కూకట్‌పల్లి 10.30,12.15,3.45,7.15,10.45PM
అపర్ణ పీవీఆర్ ఎ/సి - నల్లగండ్ల 12.30,4.40,5.30,7.359.00,11.10
GLOBAL CINEMAS LLP

సుదర్శన్ టికెట్ ధర 175/-, 110/-, 55/- 35 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND 11.00,2.30,6.00,9.45

అర్జున్ 70 - కూకట్‌పల్లి 11.00,2.30,6.00,9.30
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.00,2.15,5.45,9.00
ఆరాధన ఎ/సి - తార్నాక 11.00,2.00,6.00,9.00
AMB ఎఎంబి ఎ/సి - గచ్చిబౌలి 11.55,3.25,7.15
పీవీఆర్ ప్లానెట్ - కొంపల్లి 1.15,7.25,10.35
ఏషియన్ శివరంగ - దిల్‌సుఖ్‌నగర్ 2.15,9.15
ఏషియన్ ఎంక్యూబ్ - అత్తాపూర్ 4.10,10.40
ఏషియన్ పీవీఆర్ స్క్వేర్ - ఉప్పల్ 1.10,4.25,7.20,10.35
ఏషియన్ ఏషియన్‌రాథిక - కాప్రా 1.30,7.40
జెపి - చందానగర్ 1.15,4.20,7.25,10.30
షా కాంప్లెక్స్ - చింతల్ 11.15,6.30
సినీమార్ట్ - ఆర్.సి.పురం 1.30,4.15,7.40,10.50
ఎం.జె.ఆర్ - నారపల్లి 1.15,7.25,10.35
ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్ 1.50,7.40PM
ఎఎఎ - అమీర్‌పేట్ 3.50,7.15,10.10
పీవీఆర్ ఆర్.కె - బంజారాహిల్స్ 1.25PM
పీవీఆర్ పెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 4.00PM
పీవీఆర్ ఇనిఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 1.00,11.00PM
పీవీఆర్ నెక్సస్ మాల్ - కూకట్‌పల్లి 1.15,7.20,11.00PM
పీవీఆర్ రతలేయా - పంజాగుట్ట 2.45,10.50
పీవీఆర్ పీవీఆర్ - ఎర్రమంజిల్ 1.55,10.50
పీవీఆర్ పీవీఆర్ - మూసారంబాగ్ 12.30,10.40
పీవీఆర్ ప్రెస్టిజ్ ప్లేమ్ - గచ్చిబౌలి 4.25PM
పీవీఆర్ ఐకాన్ - హైటెక్ సిటీ 4.20,10.45
పీవీఆర్ ATRIUM మాల్ -గచ్చిబౌలి 4.20,10.45
పీవీఆర్ ఎస్2 - మల్లాపూర్ 12.05,6.25PM
రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.30,6.00,9.30
SVC లక్ష్మి ఎ/సి - కర్మన్‌ఘాట్ 11.00,2.45,6.30,10.15
సంపూర్ణ ఎ/సి - వనస్థలిపురం 10.45,2.15,5.45,9.15PM
రంగ 70 ఎ/సి - జీడిమెట్ల 10.45,2.15,6.15,10.00PM
లులు మాల్ - కూకట్‌పల్లి 1.00,11.15
CCPL ఎ/సి - మల్కాజ్‌గిరి 4.00,11.15
డి.ఎస్.ఎల్ - ఉప్పల్ 5.00,11.15PM
మంత్రామాల్ - అత్తాపూర్ 4.30,11.00PM
సుధ ఎ/సి - శాలిబండ 4.10PM
మీరజ్ - దిల్‌సుఖ్‌నగర్ 12.10,6.20PM
మీరజ్ - ఐడిపిఎల్ 12.10,6.20PM
మీరజ్ - చందానగర్ 12.10,6.20PM
అపర్ణ పీవీఆర్ - నల్లగండ్ల 1.45PM
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 3.20PM
లక్ష్మీనరసింహ - మియాపూర్ 4.40PM
ఐనాక్స్ - బంజారాహిల్స్ 11.00,10.30
జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ 10.40,7.00,10.30
ఎం.పి.మాల్ - కాచిగూడ 4.00,10.30
సత్వనెక్లిస్ మాల్ - కవాడిగూడ 1.15,10.20
అశోక ఎ/సి - వై.జంక్షన్ 10.40,6.45
ఎఎంఆర్ - మౌలాలి 10.15,1.30,4.00,10.00
మూవీటైమ్ ప్లాటినమ్ - అమీర్‌పేట్ 11.00,4.00,10.00
మూవీటైమ్ ప్లాటినమ్ - గచ్చిబౌలి 10.00,4.00,10.30
మూవీటైమ్ స్క్రీమాల్ - సనత్‌నగర్ 10.00,4.00,10.00
టివోలి ఎ/సి - సికింద్రాబాద్ 1.30,10.50PM
విజయలక్ష్మి - ఎల్‌బినగర్ 10.30,10.45PM
జిపిఆర్ - కూకట్‌పల్లి 10.00,7.00PM
స్వప్న ఎ/సి - కాటేదాన్ 2.00,9.00
ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 2.15,9.15
లక్ష్మీకళా ఎ/సి - మూసాపేట్ 11.15,2.30,6.15,9.30
శ్రీలక్ష్మీ కళామందిర్ ఎ/సి - అల్వాల్ 11.00,2.30,6.15,9.45PM
తాళ్ళూరి ఎ/సి- ఇసిఐఎల్ 11.00,2.00,6.00,9.00PM
GLOBAL CINEMAS LLP

BLOCKBUSTER నేడే చూడండి

సంధ్య 35 ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

MYTHRI రాజధాని 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
MYTHRI జగదాంబ - ఘట్‌కేసర్ 11.30,2.30,6.30,9.30
మల్లికార్జున - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30
SVC సంగీత - ఆర్.సి.పురం 11.00,2.30,6.00,9.15
సెన్సేషన్ సినిమాస్ - ఖైతరాబాద్ 11.15,6.30
శ్రీరాములు - మూసాపేట 11.30,2.30,6.30,9.30
రాజ్యలక్ష్మి - ఉప్పల్ 11.15,2.15,6.00,9.00
వెంకటరమణపద్మావతి - కాచిగూడ 2.30,9.15
SVC ఈశ్వర్ - అత్తాపూర్ 11.00,2.15,6.00,9.15
అంజలి - సికిం